

రామచంద్రారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

పటేల్ రామచంద్రారెడ్డికి ఘన నివాళి

మల్దకల్, అక్టోబర్ 26 : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్ డ్డి తనయుడు పటేల్ రామచంద్రారెడ్డికి అలంపూర్ ఎమ్మెల్యే విజ యుడు నివా ళులర్పించారు. మండలంలోని కుర్తిరావుల చెువ్వులో శనివారం నిర్వహించిన పెద్దకర్మలో పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయనతో బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు సదస్సులో ఏర్పాటు చేసిన పరికరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్,

రైతులు ఆధునిక పద్ధతుల్లో సాగు చేయాలి

- **కలెక్టర్ సంతోష్**

గద్వాల, అక్టోబర్ 26 : రైతులు ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులు సాధించొచ్చని కలెక్టర్ సంతోష్ అన్నారు. గద్వాల వ్యవసాయ మార్కెట్‌లో శనివారం ఏర్పాటు చేసిన గద్వాల రైతు సదస్సుకు కలెక్టర్ సంతోష్, గద్వాల ఎమ్మెల్యే కృష్ణమో హన్ డ్డి ముఖ్యఅ ఇతులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పించేందుకు పల్లె సృజన, గద్వాల ఎమ్మెల్యేతో కలిసి ఈ రైతు సదస్సును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సదస్సులో మొత్తం 40 స్టాళ్లు ఏర్పాటు చేయగా ఇందులో విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, డ్రిప్ ఇరిగేషన్, ఆర్గానిక్ ఎరువులు, నానోటెక్నాలజీ ఆధారిత యూరియా, ఫెస్టిసైడ్స్ వంటి అంశాలను ప్రదర్శించారు. తక్కువ నీటితో మంచి దిగుబడులు అందించే కందిపప్పు, ఆయిల్ పాం, డ్రాగన్‌ఫ్రూట్, బత్తాయి, మొదలైన పంటలు వేసుకోవాలన్నారు. ఇటు వంటి పంటలు వేసుకోవడానికి అవసరమైన సాంకేతిక సాయం కోసం పరికరాలు, టెక్నాలజీ స్టాళ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ప్రతి ఏడాది సదస్సు నిర్వహిస్తాం : ఎమ్మెల్యే బండ్ల

రైతు అవగాహన సదస్సును ప్రతి ఏడాది అక్టోబర్–నవంబర్ మాసాల్లో నిర్వహిస్తామని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ డ్డి తెలిపారు. పాతపద్ధతులకు స్వస్తి పలికి ఆధునిక పద్ధతుల్లో సాగు చేయాలని రైతులకు సూచించారు. అంతకు ముందు కలెక్టర్‌తో కలిసి ఆవర ణలో మొక్కలు నాటారు. ఉద్యానవన, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్డీవో రాంచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతు, ఉద్యానవన శాఖ అధికారి అక్బర్‌పాషా, డీఏవో సక్రియానాయక్ పాల్గొన్నారు.

కోర్టు కేసుల్లో శిక్షల శాతం పెంచేలా పనిచేయాలి

- **ఎస్పీ రావుల గిరిధర్**

వనపర్తి టౌన్, అక్టోబర్ 26 : కోర్టు కేసుల్లో శిక్షణ శాతాన్ని పెంచేలా కోర్టు డ్యూటీ అధికారులు సమర్థవంతంగా పని చే యాలని ఎస్పీ రావుల గిరి ధర్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా కోర్టు డ్యూటీ కాని స్టేబుళ్లతో శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కోర్టు కేసుల్లో శిక్షణ శాతాన్ని పెంచడంతో ప్రజలకు పోలీస్ శాఖపై మరింత గౌరవం, నమ్మకం పెరుగుతుందన్నారు. కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులు, కోర్టు క్యాలెండర్, పెండింగ్ కేసులపై, నాన్ బెయిలబుల్ వారెంట్స్, సమన్స్ తదితర అంశాలను సమీక్షించారు. కోర్టు అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సాక్షులు, నిందితులు, బాధితులను సమయానికి కోర్టులో హాజరుపరిచేలా చూసుకోవాలన్నారు. బాధితులకు , సాక్షులకు కేసుకు సంబంధించిన విషయాల్లో అవగాహన కల్పించాలని చెప్పారు. సమావేశంలో డీఎస్పీ వెంక ట్వేరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ నరేశ్, ఎస్సై శివ కుమార్, డీసీఆర్బీ ఎస్సై రవిప్రకాశ్, జిల్లా కోర్టు లైజన్ హెడ్ కాని స్టేబుల్ స త్యంతో పాటు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

జీవితంలో స్థిరపడడానికి బాల్య వివాహాలు అడ్డంకి

వనపర్తి టౌన్, అక్టోబర్ 26: యువత జీవితంలో స్థిరపడడానికి బాల్య వివాహాలు అడ్డంకిగా మారుతున్నాయని జిల్లా శిశు సంక్షేమ అధికారి లక్ష్మమ్మ ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని రాహుస్ జూనియర్ కళా శాలలో శిశు సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం, డీహెచ్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వ హించారు. ఈ కార్య క్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు అక్టోబర్ చివరి వారాన్ని చైల్డ్ మ్యారేజ్ ప్రివెన్షన్ వీక్‌గా ప్రకటించి జిల్లాలో అన్ని జూనియర్ కళా శాలతో అవగాహన కార్యక్రమాలు ఏర్పా టు చేస్తున్నామన్నారు. కార్య క్రమంలో సూపర్‌వైజర్ భారతి, జ్యోతి, డీసీపీవో రాంబాబు, భరోసా సెంటర్ నాగలక్ష్మి, డీఏజీఎడబ్ల్యూ స్టాఫ్ శ్రీవాణి, సలోమి, జెండర్ స్పెషలిస్ట్ , డీసీపీస్టాఫ్ నరేందర్, స్వరూప, కళా శాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

P NARAYANA REDDY COLLEGE OF EDUCATION
Pebbair (Village & Madal), Near PJP Camp Office Wanaparthy (Dist) 509104.
Affiliated Palamuru University, Approved by N.C.T.E- New Delhi
WANTED LECTURERS
Applications are Invited form the Qualified Candidates for the following Posts:
1. Pedagogy Subjects (02) Biological Science, English
2. Perspectives in Education (02) MA-Philosophy / Psychology / Sociology / Social Sciences.
Qualifications: Posts Sl.No. 1, 2 (PG in respective Subjects with 55% marks, M.Ed with 55% Marks and also NET/SET/ Ph.D) eligible candidates send their resumes within 5 days to the college. E-mail ID pnredu3195@gmail.com
For Further details Secretary & Correspondent
9490303038, 7799147070

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★హైదరాబాద్ & తెలంగాణ జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా/ ITI చదివిన ఎలక్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 8008345353.
MBNR-NT-98842
WANTED
★Supervisors, Sales Exicutives, Team Leaders, Dealers for a Car & Bike Polish Company. Free Room & Cooking facility. Ph: 8019399008.
NT-339365-All
ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివాదించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

పదివేల మందితో రైతు నిరసన సదస్సు

- **బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్**

పెబ్బేరు, అక్టోబర్ 26 : ఈ నెల 29న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో వనపర్తిలో పదివేల మందితో రైతు నిరసన సదస్సు నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ జిల్లా అధ్య క్షుడు గట్టు యాదవ్ చెప్పారు. శనివారం రాత్రి పెబ్బేరు ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో ఆయన మాట్లాడారు. అడుగడుగున రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఎండగట్టేందుకు ఏర్పాటు చేసిన సమా వేశానికి మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరవుతారని తెలిపారు. సీఎం రేవం త్‌రెడ్డి దేవుళ్ల మీద ఒట్టేస్తూ రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని.. దీన్ని ఎండగట్టేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమానికి పెద్ద ఎత్తున జనం తరలిరావాలని గట్టు యాదవ్ విజ్ఞప్తి చేశారు. కార్య క్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కర్రెస్వామి, మండల, పట్టణ అధ్య క్షులు రాములు, దిలీప్‌రెడ్డి, నాయకులు సాయినాథ్, ఎల్లయ్య, ఎల్లారెడ్డి, విశ్వ రూపం, మజీద్, గోవర్ధన్ రెడ్డి, సాయిరెడ్డి, మన్యం పాల్గొన్నారు.

హరీశ్‌రావు సభను జయప్రదం చేయాలి

పెబ్బేరు, అక్టోబర్ 26 : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ డ్డి ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదీన వనపర్తిలో నిర్వహించే రైతు నిరసన సదస్సును జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల నాయకులు విజ్ఞప్తి చేశారు. శనివారం బీ ఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాములు ఆధ్వర్యంలో గ్రామాల్లో, పట్టణ పార్టీ అధ్య క్షుడు దిలీప్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో వారు ప్రచారం నిర్వ హించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరయ్యే ఈ సదస్సుకు పెద్దఎత్తున ప్రజలు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్‌చైర్మన్ కర్రెస్వామి, నాయకులు పెద్దింటి వెంకటేశ్, రమేశ్ పాల్గొన్నారు.

ఖిల్లా ఘణపురం మండలంలో..

ఖిల్లా ఘణపురం, అక్టోబర్ 26 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, ప్రజలకు ఇచ్చిన మోస పూరిత హామీలను ఎండగట్టేందుకు ఈనెల 29వ తేదీన జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టనున్న రైతు నిరసన సదస్సును విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాళ్లకృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్న ఇప్పటికీ హామీలు అమలు చేయడంలో విఫల మైనదన్నారు. రైతులను నట్టేటా ముంచుతూ రైతు భరోసా, రైతు బీమా, రైతు రుణమాఫీని అమలు చేయకుండా మోసం చేసిందన్నారు. అందుకని మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సదస్సుకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరా రు. సమావేశంలో మాజీ జెడ్పీటీసీ సామ్యనాయక్, మార్కెట్ కమిటీ జిల్లా మాజీ అధ్య క్షుడు లక్ష్మారెడ్డి, నాయకులు విజయ్‌కుమార్, జాత్రునాయక్, కృష్ణయ్యగౌడ్, మన్యంగౌడ్, బాలాంజనేయులుగౌడ్, కృష్ణయ్య, చెన్నయ్య, రాములు, అంజి డ్డి, గోపాల్, ప్రతాప్ , ఆంజ నేయులు పాల్గొన్నారు.

పెబ్బేరులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

విజయవంతం చేయాలి

వనపర్తి టౌన్, అక్టోబర్ 26: ఈనెల 29వ తేదీన జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి నిరంజన్ డ్డి ఆధ్వర్యంలో చేపట్టనున్న రైతు నిరసన సదస్సును విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం బీఆర్ఎస్ నాయకులు జిల్లాకేంద్రంలోని పలు వార్డుల్లో పర్యటిస్తూ కార్మికులు, రైతుల మద్దతు కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని కాలనీవాసులు ఆగ్ర హాన్ని వెలిబుచ్చారు. రైతు నిరసన సదస్సును విజయవంతం చేస్తామన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మాజీ మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించే రైతు నిరసన సదస్సుకు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలు పునిచ్చారు. కార్య క్రమంలో బీఆర్ఎస్ నాయకులు బి.లక్ష్మయ్య, గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, విజ య్‌కుమార్, నందిమల్ల అశోక్, గంధం పరంజ్యోతి, కౌన్సిలర్లు బండారు కృష్ణ, కంచె రవి, ఉంగ్లం తిరుమల్, డ్యానియెల్, కవిత తదితరులు ఉన్నారు.

పెబ్బేరులో మాట్లాడుతున్న గట్టుయాదవ్

ప్రామాణిక ఆపరేటింగ్ విధానం అమలు చేయాలి

- **వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి టౌన్, అక్టోబర్ 26 : వయస్సుకు తగిన ఎత్తు, బరువు లేని పిల్లల వైద్య నిమిత్తం ఏర్పాటు చేసిన ఎన్ఆర్‌సీలో నిర్ధిష్ట మైన ప్రామాణిక ఆప రేటింగ్ విధానం అమలు చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి శనివారం తనిఖీ చేశారు. జిల్లాలోని స్యామ్ మ్యామ్ పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి వయస్సుకు తగిన ఎత్తు, బరువు లేకుండా ఉండలానికి గల కారణాలు తెలుసు కొని చికిత్సతో పాటు అక్కడే పౌష్టికాహారం అందించి పూర్తిస్థాయి ఫలితాలు సాధించాలని వైద్యులను ఆదేశించారు. జిల్లాలో 200 వరకు స్యామ్, మ్యామ్ పిల్లలు ఉన్నట్లు స్త్రీ శిశు సంక్షేమ శాఖ గుర్తించిదని, వారిని ఎన్ఆర్‌పీ కేంద్రానికి రప్పించి సరైన వైద్యంతో పాటు పౌష్టికా హరం అందించాలని సూచించారు. ఇక్కడ ఉన్న వైద్య సిబ్బందితోపాటు ఒక అంగన్‌వాడీ కార్యకర్త, హెల్పర్, ఆశ వర్కర్‌ను అందుబాటులో ఉంచే విధంగా చూడాలని సూచించారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ భవనాన్ని పరిశీలించి డిసెంబర్ చివరి నాటికి భవన నిర్మాణం పూర్తి చేయాలని కాంట్రాక్టరు, వైద్య ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మాతా శిశు కేంద్రంలో నిరుప యోగంగా ఉన్న సిటి స్కాన్ యూనిట్‌ను వెంటనే ప్రభుత్వ దవాఖానకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ ప్రభుత్వ దవాఖానలో కంటి శస్త్ర చికిత్స నిమిత్తం ఏర్పాటు చేస్తున్న ఆపరేట్ థియేటర్ గది మరమ్మతు పనులను పరి శీలించి నవంబర్ 4వ తేదీ వరకు పనులు పూర్తి కావాలని ఆదేశించారు.

చిన్నారులను ఆరోగ్యవంతులుగా చేయాలి

జిల్లాలో చిన్నారులను ఆరోగ్యవంతులుగా తయారు చేసేందుకు రాష్ట్రీయ బాల్ స్వస్థ కార్యక్రమం ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శనివారం వనపర్తి పట్టణంలోని పీహెచ్‌సీలో నిర్వహించిన చిన్న పిల్లల హృదయ వ్యాధుల ఉచిత వైద్య శిబిరాన్ని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి పరిశీలించారు. ఆర్‌బీఎస్‌కే ద్వారా ఎన్ఎండీసీ సౌజన్యంతో హృదయ ఫౌండేషన్ హైదరాబాద్ వారు జిల్లాలో హృదయ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. స్టార్ హాస్పిటల్ పిడి యాట్రిక్ కార్డియాలజిస్ట్ సుమన్ బ్యాస్ వైద్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 84మంది చిన్నారులను పరీక్షించగా 11మందికి శస్త్ర చికిత్సలు అవసరం కాగా 13 మంది చిన్నారులకు వైద్య సేవలు అవసరమని డాక్టర్లు తెలిపారు. శస్త్ర చికిత్సలు సైతం ఆరోగ్య శ్రీ కింద హైదరాబాద్‌లో ఉచితంగా చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్‌బీఎస్‌కే ప్రతి మండలం, గ్రామంలో వెళ్లి పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులు తెలుసుకోవడం అనీ మియాతో బాధపడుతున్న వారికి వైద్య చికిత్సలు చేయడం, క్రమం తప్పకుండా టీకాలు వేయడం వంటి కార్య క్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్, ప్రోగ్రాం ఆఫీసర్లు పరిమళ, సాయినాథ్‌రెడ్డి, సూపరింటెండెంట్ రంగారావు, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మమ్మ, టీఎ ఫ్ఎం ఇసీసీ కార్యనిర్వహక ఇంజినీరు జైపాల్ రెడ్డి, డీఈఎల మున్సిపల్ చైర్మన్ మహేశ్ పాల్గొన్నారు.

వైద్యులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

మున్సిపల్ కమిషనర్ బదిలీ

వడ్డేపల్లి, అక్టోబర్ 26: వడ్డేపల్లి పురపాలక కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న లక్ష్మారెడ్డి ఎట్టకేలకు జడ్చర్లకు బదిలీ అయ్యారని మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణ తెలిపారు. ఆయన స్థానంలో జడ్చర్ల నుంచి రాజయ్య వడ్డేపల్లి కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టనున్నారని పేర్కొన్నారు. వడ్డేపల్లి పుర కమినషర్ బదిలీ గురించి కలెక్టర్‌కు ఫిర్యాదు, కోర్టులో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే.

మండల పరిషత్ ప్రత్యేకాధికారిగా గోవిందయ్య

గట్టు, అక్టోబర్ 26 : గట్టు మండల పరిషత్ ప్రత్యేకా ధికారిగా జిల్లా హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ ఏడీ గోవిందయ్య నియ మితుల య్యారు. ఎంపీడీవో కార్యాలయంలో ఆయన బాధ్యతలను శనివారం స్వీకరించారు. కాగా మొదటగా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ వెంకటరమ ణను ప్రత్యేకాధికారిగా నియమించారు. ఆయన బాధ్యతలు స్వీకరించిన ఒకటి, రెండు రోజులకే బదిలీ కావడంతో వెళ్లిపో యారు. అనంతరం జిల్లా ఆడిట్ అధికారి బీమ్లాను ప్రత్యేకా ధికారిగా నియమించారు. అయితే ఈ స్థాయి అధికారిని మండల పరిషత్ ప్రత్యేకాధికారిగా నియమించరాదని ఆదేశాలు జారీ అయ్యాయి. అనంతరం తాజాగా హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ ఏడీ గోవిందయ్యను గట్టుకు మండల పరిషత్ ప్రత్యేకా ధికారిగా నియమించారు.

సీపీఎం మహాసభ లోగో ఆవిష్కరణ

వనపర్తి టౌన్, అక్టోబర్ 26 : నవంబర్ 10,11 తేదీల్లో వీపనగండ్ల మండల కేంద్రంలో నిర్వహించనున్న సీపీఎం మూడో జిల్లా మహాసభ లోగోను శనివారం సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ సీపీఎం జిల్లా నాయకులతో కలిసి జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ 10వ తేదీన నిర్వ హించే సభకు ముఖ్య అతిథిగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీర భద్రం హాజరవుతారన్నారు. ఈ సభల్లో జిల్లాలో ప్రజలు , కార్మికులు, రైతులు, కూలీలు ఎదుర్కొం టున్న సమస్యలపై చర్చిస్తారన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ. జబ్బార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్టా ఆంజ నేయులు, బాల్‌రెడ్డి, గోపి , ఆంజ నేయులు, జిల్లా నాయకులు ఎం.రాజు, ఎస్.రాజు, రమేశ్, అజయ్, సాయిలీల పాల్గొన్నారు.

బండ్ల రాజశేఖర్‌రెడ్డిని అరెస్టు చేయాలి

గద్వాలటౌన్,అక్టోబర్ 26 : మైనర్ మృతికి కారణమైన సీడ్ ఆర్గనైజర్ బండ్ల రాజశేఖర్‌రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని బీజేపీ జిల్లా అధ్య క్షుడు రామచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మైనర్‌ను పనిలో పెట్టుకోవడమే కాకుండా దొంగతనం మోపడం దారు ణమున్నారు. పోలీస్‌స్టే షన్‌లో ఫిర్యాదు చేయడంతో బాలిక అవమానభారంతో ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందడం చాలా బాధకరమన్నారు. సదరు వ్యక్తిపై హత్యా నేరం సెక్షన్‌ను వెంటనే అమలు చేసి అరెస్టు చేయాలన్నారు. మైనర్ బాలికతో వెట్టి చాకిరి చేయిం చకున్న రాజశేఖర్‌రెడ్డిపై ఎందుకు కేసు నమోదు చేయలేదో పోలీసులు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలె అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు , దేవదాస్, అనిల్, ఆసిఫ్, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

పారశాలను తనిఖీ చేసిన డీఈవో

కొత్తకోట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షిస్తున్న డీఈవో గోవిందరాజులు

మదనాపురం, అక్టోబర్ 26 : కొత్తకోట పట్టణంలోని దండుగడ్డ కాలనీలోని ప్రాథమిక పాఠశాలను డీఈవో గోవిందరాజులు శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఈవో తెలుగు, గణితంలో విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించారు. బడీడు పిల్లలను బడిలో చేర్పించేం దుకు కృషి చేయాలన్నారు. డీఈవో వెంట ఎంఈవో కృష్ణయ్య, హెచ్ఎం నర్సమ్మ, ఉపాధ్యాయులు చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

స్కూళ్లను తనిఖీ చేసినఎంఈవో

ధరూరు, అక్టోబర్ 26 : విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించి విద్యా భివృద్ధికి ఉపాధ్యా యులు కృషి చేయాలని ఎంఈవో రవీంద్ర బాబుఅన్నారు. మండలంలోని నెట్టెంపాడు, జీరబండ, భీంపురం, చిన్నపాడు, నాగర్‌దొడ్డి పాఠశాలలను శనివారం తనిఖీ చేసి ఎస్ఏ–1 పరీక్షల నిర్వహణను పరిశీలించారు. అలాగే మధ్యాహ్న భోజన నాణ్యతను పరి శీలించి, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని వంట ఏజెన్సీకి సూచించారు. అలాగే భీంపురం పాఠశాలలో విద్యార్థులకు రెండో జత యూనిఫాంను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధా నోపా ధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ఉండవెల్లి, అక్టోబర్ 26: మండలంలోని ఇటిక్యాలపాడు ఫూర్ డాబా వద్ద ఆగి ఉన్న లారీని వెనుక నుంచి కారు ఢీకొనడంతో ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన శనివారం చోటు చేసుకున్నది. 108సిబ్బంది ఈఎంటీ రాధామోహన్, పైలేట్ శ్రీశైలం కథనం ప్రకారం.. ఏపీలోని కడప జిల్లాకు చెందిన ముగ్గురు వ్యక్తులు కారులో హైదరాబాద్‌కు వెళ్తున్నారు. ఇటిక్యాలపాడు శివారు ఫూర్ డాబా వద్దకు రాగానే ముందు నిలిపి ఉన్న లారీని ఢీకొన్నారు. దీంతో కృష్ణారెడ్డి అనే వ్యక్తి తలకు తీవ్ర గాయాలు కావడంతో 108లో కర్నూలు దవాఖానకు తరలించారు.

వార్డు ఆధికారిపై చర్యలు తీసుకోవాలి

మదనాపురం, అక్టోబర్ 26 : కొత్తకోట పట్ట ణానికి చెందిన పి.భాస్కర్ డ్డి తండ్రి బాలస్వా మిరెడ్డి ఇంటిపేరు మార్పిడి కోసం 18రోజుల కిందట మున్సిపల్ కార్యాలయంలో దర ఖాస్తు చేసుకున్నాడు. ఈ విషయంపై మున్సిపల్ మేనేజర్ రవీందర్‌ను 1, 2, 6, 8, 25 వార్డులకు చెందిన కౌన్సిలర్లు కొండా డ్డి, రాములుయాదవ్, సంధ్య, నాగన్న యాదవ్, రామ్మో హన్ డ్డిలు వివరణ కోరగా వార్డు ఆఫీసర్ జయరాంను పిలిచి దర ఖాస్తు విషయంపై ఆరా తీశారు. వార్డు ఆఫీసర్ మాట్లాడుతూ నేను మార్పిడి చేయను, సీఎంకు చెప్పుకుం టలా లేదా కలెక్టర్, ఎమ్మెల్యేకు చెప్పుకుంటారా చెప్పుకోండి అంటూ వాదిస్తుండగా మాజీ జెడ్పీటీసీ విశ్వే శ్వర్ వచ్చి మున్సిపల్ మేనేజర్‌ను అడు గతున్న సమయంలో నువ్వు ఎవడు రా అంటూ మాజీ జెడ్పీటీసీని నెట్టేసి చేయి చేసుకున్నాడని కౌన్సిలర్లు విచారం వ్యక్తం చేస్తూ శనివారం కలెక్టర్ ఆదర్శ్ సురభికి కలిసి ఫిర్యాదు చేశాడు. వీధి రౌడీలా ప్రవర్తించిన వార్డు అధికారిపై చర్యలు తీసు కొని విధుల నుంచి తొట గొచాలని ఫిర్యా దులో పేర్కొన్నారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు వసీం ఖాన్, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌జీ, అద్వానీ, రాములు తదితరులు ఉన్నారు.

క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి

వీపనగండ్ల, అక్టోబర్ 26 : క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని ఎస్సై రాణి అన్నారు. దీపావళి పండుగ గంగమ్మ జాతరను పురస్కరిం చకొని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్న మెంట్ ను బీజేపీ రాష్ట్ర యువ నాయకుడు ధారాసింగ్, దండోరా రాష్ట్ర నాయకుడు మీసాల రాము, రైతు బంధు సమితి మాజీ మండలాధ్య క్షుడు ముంత మల్లయ్య యాదవ్, కాంగ్రెస్ మండలా ధ్య క్షుడు బీరయ్య యాదవ్ లతో ఆమె శనివారం ప్రారం భించారు.

పదోపటాలంలో పోలీసుల బైక్‌ర్యాలీ

ఎర్రవల్లి చౌరస్తా, అక్టోబర్ 26: ఎర్రవల్లి మండల కేంద్రంలోని పదోప టాలంలో శనివారం పోలీసు అమర వీరుల దినోత్సవం సందర్భంగా కమాండెంట్ సాంబయ్య ఆధ్వర్యంలో సిబ్బంది బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పదోప టాలం నుంచి బైక్‌ర్యాలీ ప్రారంభమై అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఎర్రవల్లి మీదుగా షేక్‌పల్లి, కొండేరు వరకు సాగింది. కార్య క్రమంలో అదనపు కమాండెంట్ సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ కమాం డెంట్ చౌహాన్, ఆర్ ఎస్ రాజారావు, వెంక ట్వేర్లు, రాజు, గోపాల్, సుధీర్, సయ్య డ్షా, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.